క్లుప్తంగా

మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి



మహబూబాబాద్: మున్సిపాలిటీ అభివృద్ధికి అన్నివిధాలా కృషి చేస్తానని మున్సిపల్ చైర్మన్ పాల్వాయి రామ్మోహన్‌రెడ్డి అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని 18వ వార్డులో బటర్ ఫ్లై పార్క్‌ను చైర్మన్ ప్రారంభించారు. పలు వార్డుల్లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో కమిషనర్ ప్రసన్న రాణి, డీఈ సీహెచ్ ఉపేందర్, కౌన్సిలర్లు జనార్దన్, సోమయ్య, వేణు మాదవ్, తదితరులు పాల్గొన్నారు.

బాస్కెట్‌బాల్ కోర్టు నిర్మాణానికి శంకుస్థాపన



గార్ల: ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ సీడీపీ నిధులు రూ.10లక్షల వ్యయంతో నిర్మించే బాస్కెట్ బాల్ కోర్టుకు ఎంపీపీ శివాజీచౌహాన్ సోమవారం శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు లక్ష్మణ్‌నాయక్, ఎంపీటీసీ రమేష్, కోఆప్షన్ ఎండి ఖదీర్, యాదవ సంఘం జిల్లా అధ్యక్షుడు రాజుయాదవ్, హెచ్‌ఎం వెంకటేశ్వర్లు, ఎస్‌ఎంసీ చైర్మన్ కుమార్‌గౌడ్ పాల్గొన్నారు.

వాసవీ క్లబ్‌కు ఐదు అవార్డులు



మహబూబాబాద్ రూరల్: మహబూబాబాద్ వాసవీ క్లబ్‌కు ఐదు అవార్డులు వచ్చాయి. గార్లపాటి రీకాన్ వెంకటేశ్వర సేవా పురస్కారాలు, గార్లపాటి జోన్ సోషల్ నిఖిల్, శ్రావణి సేవా పురస్కారాల ప్రదాన వేడుకలు వరంగల్ గోల్డెన్ గార్డెన్‌లో ఆదివారం రాత్రి ఘనంగా జరిగాయి. కార్యక్రమంలో క్లబ్ ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ వేంశెట్టి కిషోర్ కుమార్, క్లబ్ అధ్యక్షుడు సోమ రాజనీకుమార్, కార్యదర్శి సోమ రాధాకృష్ణ, కోశాధికారి పుల్లఖండం ప్రభాకర్ రావు, క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

కారెక్కిన కాంగ్రెస్ కౌన్సిలర్



తొర్రూరు/తొర్రూరు రూరల్: పట్టణంలో కాంగ్రెస్‌కు గట్టి ఎదురుదెబ్బ తగిలింది. పార్టీకి చెందిన మున్సిపాలిటీ 2వ వార్డు కౌన్సిలర్, కాంగ్రెస్ మహిళా విభాగం మండల అధ్యక్షురాలు తూనం రోజా బీఆర్‌ఎస్‌లో చేరారు. సోమవారం మండల శివారులో జరిగిన బీఆర్‌ఎస్ బహిరంగ సభలో ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ సమక్షంలో బీఆర్‌ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. వారితో కాంగ్రెస్ యువజన నేత తూనం శ్రావణ్, బీజేపీ మండల నాయకుడు అనుమాండ్ల ప్రదీప్‌రెడ్డి, యాకూబ్‌రెడ్డిల తోపాటు పలువురు బీఆర్‌ఎస్‌లో చేరారు.

ఉద్యోగాలు సాధించడం అభినందనీయం

కురవి: పట్టుదల, కృషితో పోలీసులు ఉద్యోగాలు సాధించడం అభినందనీయమని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని సీపీఐ కార్యాలయంలో ఇటీవల పోలీసు నియామక ఫలితాలు, ఆర్మీలో ఉద్యోగాలు సాధించిన కురవికి చెందిన యువకులను ఘనంగా సోమవారం సన్మానించారు. కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి కర్నం రాజన్న, కన్నె వెంకన్న, సారయ్య, ఉద్యోగాలు సాధించిన కర్నం నిఖిల్‌వర్మ, రాజ్‌కుమార్, సందీప్, పవన్, నాగరాజు, పవన్ పాల్గొన్నారు.

కష్టపడ్డ వారికే ఎమ్మెల్యే టికెట్ ఇవ్వాలి



గార్ల: కాంగ్రెస్ పార్టీలో 5ఏళ్లపాటు కష్టపడి ఇల్లందు నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి కృషి చేసిన నాయకులకే ఎమ్మెల్యే టికెట్ కేటాయించాలని ఇల్లందు నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు జి.రవి అన్నారు. సోమవారం పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడారు. గ్యారంటీ పథకాలను ప్రజల్లోకి పార్టీ నాయకులు కార్యకర్తలు తీసుకెళ్లి విస్తృత ప్రచారం నిర్వహించి పార్టీని గెలిపించుకోవాలని ఆయన కోరారు. సమావేశంలో పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ తాళ్లపల్లి కృష్ణగౌడ్, నానిగౌడ్, బిక్కు, బిక్షపతిగౌడ్, వెంకటేష్, సత్యనారాయణ పాల్గొన్నారు.

అభివృద్ధి ప్రదాత సీఎం కేసీఆర్

● ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్

నెల్లికుదురు: అన్నివర్గాల అభివృద్ధే లక్ష్యంగా పాలన కొనసాగిస్తున్న అభివృద్ధి ప్రదాత సీఎం కేసీఆర్ అని ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ అన్నారు. మండలంలోని బ్రాహ్మణకొత్తపల్లి, నెల్లికుదురు, పార్వతమ్మగూడెం, రావిరాల, బంజర, ఆలేరు, శ్రీ రాజ్యతండా శివారు జారుడు బండతండా, ఇనుగుర్తి మండలం చిన్నముప్పారం, రేగడి తండా, లక్ష్మీపురం గ్రామాల్లో సుమారు రూ.20కోట్లతో స్థానిక నాయకులతో కలసి బీటీ రోడ్ల నిర్మాణానికి సోమవారం శంకుస్థాపన కారక్యక్రమం నిర్వహించారు. కాగా ఇనుగుర్తి మండలం చిన్నముప్పారం నుంచి లక్ష్మీపురం వరకు బీటీ రోడ్డు పనుల శిలాఫలకంలో తన పేరు బదులు నర్సింహులగూడెం ఎంపీటీసీ పేరు పెట్టడంపై ఎంపీటీసీ కధిర జగన్ మనస్థాపానికి గురయ్యాడు. చిన్నముప్పారం నుంచి ఆలేరు వెళ్తున్న క్రమంలో అర్హులకు దళితబంధు అందడం



నెల్లికుదురు: శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే శంకర్‌నాయక్

లేదని ఎమ్మెల్యే వాహనాన్ని అడ్డుకునే ప్రయత్నం చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ ఎర్రబెల్లి మాధవి, నాయకులు భూక్య బాలాజి నాయక్, వెంకట్‌రెడ్డి, విజయ్ యాదవ్, నాయకులు పాల్గొన్నారు.

నూతన జీపీ భవనం ప్రారంభం

తండాలకు నూతన గ్రామ పంచాయతీ భవనాలు అందించిన ఘనత కేసీఆర్‌కే దక్కిందని ఎమ్మెల్యే బానోతు శంకర్ నాయక్ అన్నారు. మండలంలోని రాజ్యతండాలో రూ.18లక్షలతో నిర్మించిన నూతన గ్రామ పంచాయతీ భవనాన్ని సోమవారం ఎమ్మెల్యే ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచ్ రాధిక రమేష్, బోజ్యానాయక్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

ప్రజాసంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

కేసముద్రం: ప్రజాసంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పాటుపడుతుందని మహబూబాబాద్ ఎమ్మెల్యే శంకర్‌నాయక్ అన్నారు. సోమవారం మండలంలోని నారాయణపురం గ్రామ శివారు జారుడు బండాతండా నుంచి బీటీరోడ్డు వరకు రూ.1.60 కోట్ల నిధులతో చేపట్టే తారురోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ లక్ష్మీపతి, ఉపసర్పంచ్ కన్య, మహేందర్, యాకయ్య, శ్రీకాంత్, శంకర్, వీరన్న, జాటోత్ వీరన్న పాల్గొన్నారు. కాగా తాళ్లపూసపల్లి గ్రామంలోని గౌడసంఘం సొసైటీకి ఎమ్మెల్యే సీడీఎఫ్ నిధుల నుంచి రూ.5లక్షలను మంజూరు చేశారని నాయకుడు రావుల రవిచందర్ రెడ్డి, వైస్ ఎంపీపీ రావుల నవీన్‌రెడ్డి తెలిపారు.

అర్హులకు 'దళితబంధు' ఇవ్వాలి

కేసముద్రం: దళితబంధు అర్హులకే ఇవ్వాలంటూ దళితులు రాస్తారోకో చేపట్టిన సంఘటన మండలంలోని కల్వల గ్రామంలో సోమవారం చోటుచేసుకుంది. ఈ సందర్భంగా ఆందోళనకారులు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన దళితబంధు పథకం నిరుపేదలకు కాకుండా అనర్హులకు ఇచ్చారన్నారు. కార్యక్రమంలో శంకరయ్య, రాములు, ప్రవీణ్, సంతోష్, బిక్షం, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

అర్హులకు దళితబంధు అందడంలేదు

నెల్లికుదురు: అర్హులైన దళితులకు దళితబంధు అందడం లేదని సోమవారం మండలంలోని మునిగలవీడు దళితులు కలెక్టర్‌కు వినతిపత్రం అందించారు.



కేసముద్రం: కల్వల గ్రామంలో రోడ్డుపై రాస్తారోకో చేస్తున్న దళితులు

మండల కేంద్రంలోని అంబేడ్కర్ సెంటర్‌లో ధర్నా నిర్వహించి తహసీల్దార్ రాజుకు వినతిపత్రం అందించారు.

'తునికాకు బోనస్ పంపిణీలో అవినీతి'



ర్యాలీ నిర్వహిస్తున్న నాయకులు

మహబూబాబాద్: జిల్లాలో తునికాకు బోనస్ పంపిణీలో అవినీతికి పాల్పడిన ఫారెస్ట్ అధికారులను వెంటనే సస్పెండ్ చేయాలని పార్టీ జిల్లా కార్యదర్శి జి.ఐలయ్య డిమాండ్ చేశారు. సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ, అఖిల భారత రైతు కూలీ సంఘం(ఏఐకెఎంఎస్) ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని ఆఫీసర్ క్లబ్ నుంచి కలెక్టరేట్ వరకు ర్యాలీ నిర్వహించి కలక్టరేట్ ఎదుట ధర్నా చేశారు. ఈసందర్భంగా ఐలయ్య మాట్లాడుతూ.. తునికాకు కూలీలకు బోనస్ డబ్బులు వెంటనే ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో నాయకులు వెంకటయ్య, దేవేందర్, మురళీకృష్ణ, నాగేశ్వర్‌రావు, శ్రీశైలం పాల్గొన్నారు.

గ్రామాల అభ్యున్నతే ప్రభుత్వ ధ్యేయం

● ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ

గార్ల: గ్రామీణ ప్రాంతాల అభ్యున్నతే ప్రభుత్వ ధ్యేయం అని ఇల్లందు ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ అన్నారు. సోమవారం మండలంలోని చిన్నకిష్టాపురం, పెద్దకిష్టాపురం గ్రామాల్లో డీఎమ్ఎఫ్‌టీ నిధులతో నిర్మిస్తున్న సీసీ రోడ్లకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గతంలో ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా సీఎం కేసీఆర్ తండాలను గ్రామపంచాయతీలుగా ఏర్పాటు చేశారన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ శివాజీచౌహాన్, ఎంపీటీసీలు ఆలోత్ పరేంగస్, శీలంశెట్టి రమేష్, కోఆప్షన్ ఎండి ఖదీర్, సర్పంచ్ గంగావత్ రుక్మిణీ, మండల అధ్యక్ష, కార్యదర్శులు లక్ష్మణ్‌నాయక్, ఉమేష్, మురళి పాల్గొన్నారు.



గార్ల: శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే

బయ్యారం: మండలంలోని కోటగడ్డ నుంచి బయ్యారం వరకు 2.40కోట్ల నిధులతో నిర్మించనున్న బీటీ రోడ్డు పనులకు ఎమ్మెల్యే హరిప్రియ శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో భద్రాద్రి గ్రంథాలయసంస్థ చైర్మన్ రాజేందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ హరిసింగ్, వైస్ ఎంపీపీ గణేష్, సర్పంచ్ సీతారాములు పాల్గొన్నారు.

అదనపు కట్నం కోసం వేధింపులు

భర్త, అత్తపై కేసు నమోదు

మహబూబాబాద్ రూరల్: అదనపు కట్నం కోసం వేధిస్తున్న భర్త యాకూబ్‌పాషా, అత్త సర్వర్‌బీపై బాధితురాలు షేక్ నాజీయాఫర్హిన్ ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి విచారణ జరుపుతున్నట్లు టౌన్ సీఐ వై.సతీష్ సోమవారం తెలిపారు. నాజీయాఫర్హిన్‌కు యాకూబ్‌పాషతో 2015లో వివాహం జరగగా వారికి ఇద్దరు కుమారులు ఉన్నారు. కాగా అతడు కొంతకాలంగా ఆమెను మానసికంగా, శారీరకంగా హింసించడంతోపాటు అదనపు కట్నం కోసం వేధింపులకు గురి చేస్తున్నాడని తెలిపారు. ఇందుకు ఆమె అత్త సర్వర్‌బీ కూడా సహకరిస్తూ తీవ్ర ఇబ్బందులకు గురి చేసిందన్నారు. అంతేకాకుండా అతడు మరో మహిళతో అక్రమ సంబంధం పెట్టుకున్నాడని బాధితురాలు ఫిర్యాదు చేసిందని సీఐ పేర్కొన్నారు.

బాల్యవివాహాలు చట్టరీత్యా నేరం

మహబూబాబాద్ అర్బన్: బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని 18సంవత్సరాలు దాటిన తర్వాతనే ఆడపిల్లలకు వివాహాలు చేయాలని కైలాష్ సత్యార్థి చిల్డ్రన్స్ ఫౌండేషన్ షేర్ స్వచ్ఛంద సంస్థ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ వసుంధర అన్నారు. జిల్లా కేంద్రంలోని వికాస్ జూనియర్ డిగ్రీ కళాశాలలో సోమవారం బాల్య వివాహాలపై అవగాహన ర్యాలీని కళాశాల కరస్పాండెంట్ బిక్కి వెంకటేశ్వర్లు జెండా ఊపి ప్రారంభించారు. చదువుకునే వయసులో పెళ్లి చేయకూడదని, ఫోక్సో యాక్ట్ 2012, చైల్డ్ లేబర్ యాక్ట్ 1986 చట్టాలు అమలులోకి వస్తాయన్నారు.



ర్యాలీ ప్రారంభిస్తున్న వెంకటేశ్వర్లు

కార్యక్రమంలో కౌన్సిలర్లు శ్రీలత, సుమలత, హిమబిందు, చిత్తారి సోమన్న, రమేష్ పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం



మహబూబాబాద్ రూరల్: జంగిలిగొండలో సీసీ రోడ్డు పనులు ప్రారంభిస్తున్న ఎంపీటీసీ

కురవి: మండలంలోని నేరడ శివారు చీమ్లా తండా జీపీ పరిధిలోని భంగ్యా తండాలో ఎమ్మెల్యే రెడ్యానాయక్ సహకారంతో రూ.5లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణ పనులను కురవి సొసైటీ చైర్మన్ దొడ్డగోవర్ధన్‌రెడ్డి, బీఆర్‌ఎస్ యూత్ రాష్ట్ర నాయకుడు గుగులోత్ రవి సోమవారం ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచ్ మంగీలాల్, ఉప సర్పంచ్ వెంకన్న, రమేష్, సాలమ్మ పాల్గొన్నారు.

బీటీ రోడ్డు పనులు ప్రారంభం

మహబూబాబాద్ రూరల్: మండలంలోని రెడ్యాల గ్రామం నుంచి గుంపెల్లగూడెం వరకు నిర్మించనున్న బీటీ రోడ్డు నిర్మాణ పనులకు సోమవారం పీఏసీఎస్ చైర్మన్ నాయిని రంజిత్, ఏఎంసీ వైస్ చైర్మెన్ గుండా రాజశేఖర్, రెడ్యాల ఎంపీటీసీ చింతల లలిత శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ అశోక్, సైదులు, వెంకన్న, మురళీ పాల్గొన్నారు.

జంగిలిగొండలో..

మండలంలోని జంగిలిగొండ గ్రామంలో శివరాత్రి రాములు ఇంటి ముందు నుంచి విద్యుత్ సబ్‌స్టేషన్‌కు వెళ్లే దారికి సీసీ రోడ్డు నిర్మాణ పనులకు సోమవారం శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ రామచంద్రమ్మ, సర్పంచ్ సాయిలు, పీఏసీఎస్ డైరెక్టర్ విజయసుధాకర్, బీఆర్‌ఎస్ గ్రామ అధ్యక్షుడు కొమురెల్లి పాల్గొన్నారు.

ఎన్నికల సమరానికి సిద్ధం కావాలి

డోర్నకల్: ఎన్నికల షెడ్యూల్ ప్రకటన వచ్చినందున మున్సిపాలిటీ పరిధిలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఎన్నికల సమరానికి సిద్ధం కావాలని డోర్నకల్ కాంగ్రెస్ పట్టణ నాయకుడు ఎల్లావుల హరికృష్ణ కోరారు. సోమవారం మాట్లాడుతూ.. డోర్నకల్ శాసన సభ నుంచి కాంగ్రెస్ అభ్యర్థిని భారీ మెజారిటీతో గెలిపించి డిసెంబర్ 9న కాంగ్రెస్ పార్టీ నేత ముఖ్యమంత్రి పదవికి ప్రమాణ స్వీకారం చేయించేందుకు కృషి చేయాలని కోరారు.

విప్లవ వేగుచుక్క చే గువేరా

నెహ్రూసెంటర్: ప్రపంచ విప్లవోద్యమంలో వేగుచుక్కల నిలిచిన చే గువేరా ఆశయ సాధనకు యువతరం కృషి చేయాలని పీవైఎల్ రాష్ట్ర నాయకులు పైండ్ల యాకయ్య, కె.రాకేష్ అన్నారు. జిల్లా కేంద్రంలోని సంఘ కార్యాలయంలో చే గువేరా వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి సోమవారం నివాళులర్పించారు. కార్యక్రమంలో పీవైఎల్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కందాల రంగయ్య, ఇరుగు అనిల్, శ్రీను, వెంకన్న, మహేష్, రమేష్ పాల్గొన్నారు.

రుణమాఫీ అమలు చేయాలి

మహబూబాబాద్: రైతులకు లక్ష వరకు రుణ మాఫీ చేసినట్లు ప్రభుత్వం ప్రకటించినా నేటి వరకు అమలు కాలేదని రైతులు రాములు , మంగ్యా, లింగ్యా ఆవేదన వ్యక్తం చేశారు. మండలంలోని అమనగల్, అయోధ్య, జంగిలిగొండ, శనిగపురం గ్రామాలకు చెందిన పలువురు రైతులు స్థానిక ఎస్‌బీఐ బ్యాంక్ ఎదుట సోమవారం ఆందోళన చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రభుత్వం రుణమాఫీ చేసినట్లు సెల్ ఫోన్‌లకు మేసేజ్ వచ్చి మూడు నెలలు అవుతున్నా నేటికి అమలు కాలేదన్నారు.

కనీస వేతనం రూ.18వేలు ఇవ్వాలి

కురవి: పెరుగతున్న ధరలకు అనుగుణంగా ఆశ కార్యకర్తల పారితోషికాన్ని, కనీస వేతనంగా రూ.18వేలు ఇవ్వాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్ డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలో బలపాల పీహెచ్‌సీ పరిధిలో పని చేస్తున్న 77 మంది ఆశకార్యకర్తలు సీఐటీయూలో చేరి సమ్మెలో కూర్చున్నారు. కార్యక్రమంలో సిరసాని కాళేశ్వరీ, హేమలత, నిర్మల, సుజీత, విజయ, రాంబాయి పాల్గొన్నారు.

గార్ల: ఆశవర్కర్ల సమస్యలు సత్వరమే పరిష్కరించాలని మాజీ ఎంపీపీ, ఎంపీటీసీ మాలోత్ వెంకట్ లాల్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం సమ్మెకు సంఘీభావం తెలిపారు. సీఐటీయూ మండల కన్వీనర్ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి

మహబూబాబాద్: ఆశవర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని ఏటీయూసీ జిల్లా అధ్యక్షుడు అజయ్‌సారధిరెడ్డి డిమాండ్ చేశారు. ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఆశవర్కర్లు జిల్లా కేంద్రంలో భారీ ర్యాలీ నిర్వహించి కలెక్టరేట్ ధర్నా చౌక్ వద్ద ఆందోళన చేశారు. కార్యక్రమంలో రేషపల్లి నవీన్, మంద శంకర్, పెరుగు కుమార్, రేణుక, కరుణశ్రీ, సునీత పాల్గొన్నారు.



కురవి: సమ్మెలో పాల్గొన్న ఆశాకార్యకర్తలు

ఉపాధ్యాయులకు శిక్షణ

డోర్నకల్: స్థానిక జెడ్పీహెచ్‌ఎస్‌లో సోమవారం పాఠశాలలో టాబ్‌ల వినియోగంపై ఉపాధ్యాయులకు శిక్షణ ఇచ్చారు. జెడ్పీహెచ్‌ఎస్ హెచ్‌ఎం నర్సింహరావు కోర్సు డైరెక్టర్‌గా వ్యవహరించగా, సీఆర్‌పీ కవిత పాల్గొన్నారు.

'ప్రొటోకాల్ పాటించడం లేదు'

నెల్లికుదురు: పేరుకే జిల్లా పదవి అని, అభివృద్ధి పనులు ప్రారంభించే శిలాఫలకాలపై తన పేరు పెట్టడం లేదని రైతు సమన్వయ సమితి జిల్లా కోఆర్డినేటర్ భూక్య బాలాజి నాయక్ ఆవేదన వ్యక్తం చేశాడు. సోమవారం మండలంలోని వివిధ గ్రామాలల్లో రూ.20కోట్లతో బీటి రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన కార్యక్రమాల్లో పాల్గొని ఆయన విలేకరులతో మాట్లాడారు.

భూమి పూజ

మహబూబాబాద్ రూరల్: జిల్లా కేంద్రంలోని 24వ వార్డు పరిధిలో శ్రీగడిమైసమ్మ తల్లి ఆలయ నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. స్థానిక మున్సిపల్ వార్డు కౌన్సిలర్ మార్నేని వెంకన్న, ఆలయ నిర్మాణ సంధానకర్త మాదర బోయిన యాకయ్య, పిట్టల గోపాల్, మార్నేని కిరణ్‌కుమార్, కదారి యాకయ్య, ఐలేష్, గుర్రాల శ్రీను, విజయ్‌కుమార్ యాదవ్ పాల్గొన్నారు.

'ఇంటింటికీ కాంగ్రెస్'

దంతాలపల్లి: మండలం గున్నెపల్లి గ్రామంలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఇంటింటికీ కాంగ్రెస్ కార్యక్రమంలో భాగంగా సోమవారం గ్యారంటీ పథకాలపై ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో బ్లాక్ అధ్యక్షుడు రాజశేఖర్, మండల అధ్యక్షుడు బట్టునాయక్, ఎంపీటీసీ సతీష్ పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజన కార్మికుల ర్యాలీ

మహబూబాబాద్: మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఆకుల రాజు డిమాండ్ చేశారు. సీఐటీయూ ఆధ్వర్యంలో మధ్యాహ్న భోజన కార్మికులు సమ్మెలో భాగంగా చలో కలెక్టరేట్ చేపట్టగా కలెక్టర్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సమ్మెట రాజమౌళి, నాగన్న, మల్లేశం, మల్లయ్య పాల్గొన్నారు.

'ఉపాధి' పనులు ప్రారంభం

మహబూబాబాద్ రూరల్: మండలంలోని జంగిలిగొండ గ్రామంలో ఉపాధి హామీ పనులను సర్పంచ్ యాకసాయిలు సోమవారం ప్రారంభించారు. జీపీ కార్యదర్శి గవిని మహేష్, ఎఫ్‌ఏ ఉమారాణి పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల చేయూత

డోర్నకల్: మండలంలోని గొల్లచర్ల శివారు గన్యా తండాకు చెందిన ధరావత్ సంజయ్ జెడ్పీహెచ్‌ఎస్‌లో 10వ తరగతి చదువుతూ ఇటీవల బోన్ కేన్సర్ బారిన పడ్డాడు. సంజయ్ చికిత్స కోసం ఉపాధ్యాయులు తమవంతు సహాయంగా రూ.26,200 నగదును సోమవారం సంజయ్ తల్లిదండ్రులకు అందించారు. హెచ్‌ఎం నర్సింహరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఎన్నికల ప్రచార రథానికి పూజలు

కురవి: ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ ఎన్నికల ప్రచార రథానికి మండల కేంద్రంలోని భద్రకాళీ సమేత శ్రీ వీరభద్రస్వామి ఆలయంలో ఎమ్మెల్యే సతీమణి సీతమహాలక్ష్మీ, కుమారుడు సూర్య చంద్ర ప్రత్యేక పూజలు చేశారు.

ఆదివాసీ హక్కుల కోసం పోరాడాలి

నెహ్రూసెంటర్: ఆదివాసీలకు అడవిపై పూర్తి హక్కులు దక్కాలని జల్ జంగిల్ జమీన్ నినాదంతో నిజాం నిరంకుశత్వంపై పోరాడిన గొప్ప పోరాట యోధుడు కొమురంభీం అని గిరిజన సామాజిక చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు గుగులోత్ కిషన్‌నాయక్ అన్నారు. కొమురంభీం వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి సోమవారం నివాళులర్పించారు. కార్యక్రమంలో రమేష్, రాములునాయక్, శ్రీను, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ప్రధాన కార్యదర్శిగా మల్సూర్

బయ్యారం: తుడుందెబ్బ మండల ప్రధాన కార్యదర్శిగా బొల్లి మల్సూర్‌ను సోమవారం ఎన్నుకున్నారు.

తహసీల్దార్‌గా బాధ్యతల స్వీకరణ

కేసముద్రం: కేసముద్రం తహసీల్దార్‌గా తాళ్లూరి దామోదర్ సోమవారం మండల కేంద్రంలోని తహసీల్ కార్యాలయంలో బాధ్యతను స్వీకరించారు. సీరోలు మండల తహసీల్దార్‌గా పనిచేసిన దామోదర్ బదిలీపై ఇక్కడికి రాగా, ఇక్కడ తహసీల్దార్‌గా పనిచేసిన నరేష్ బదిలీపై సీరోలుకు వెళ్లాడు. కాగా కేసముద్రం డిప్యూటీ తహసీల్దార్‌గా పనిచేసిన పులి సాంబశివుడు తహసీల్దార్‌గా ప్రమోషన్‌పై ఖమ్మం జిల్లాకు బదిలీ అయ్యారు.

రైళ్లను పునరుద్ధరించాలి

డోర్నకల్: కరోనా సమయంలో రద్దు చేసిన రైళ్లను పునరుద్ధరించాలని మాజీ డీఆర్‌యూసీసీ సభ్యుడు మైనుపాషా సోమవారం రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్రను కలసి వినతిపత్రం అందించినట్లు తెలిపారు.

సంక్షేమ పథకాలు బీఆర్‌ఎస్ అనుచరులకేనా..

కేసముద్రం: ప్రభుత్వ అందిస్తున్న సంక్షేమ పథకాలు బీఆర్‌ఎస్ అనుచరులకేనా అని సీపీఐ మండల కార్యదర్శి చొప్పరి శేఖర్, మండల సహాయ కార్యదర్శి మంద భాస్కర్ ప్రశ్నించారు. సోమవారం మండల కేంద్రంలో అర్హులకు సంక్షేమ పథకాలు అందించాలంటూ సీపీఐ ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. కార్యక్రమంలో నాయకులు దాసరి లింగస్వామి, శరత్ పాల్గొన్నారు.

కేటీఆర్ సభకు తరలిన గులాబీ శ్రేణులు

పెద్దవంగర: తొర్రూరు డివిజన్ కేంద్రంలో చేపట్టిన మంత్రి కేటీఆర్ సభకు సోమవారం బీఆర్‌ఎస్ శ్రేణులు భారీగా తరలి వెళ్లారు. మండల అధ్యక్షుడు ఈదురు ఐలయ్య వాహనాలకు జెండా ఊపి ప్రారంభించారు. యూత్ నాయకులు ఎన్ఆర్‌ఐ సునీల్ రెడ్డి ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ చేపట్టారు. కార్యక్రమంలో నాయకులు రామచంద్రయ్య శర్మ, యాదగిరి రావు, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం

కురవి: సీరోలు మండలం రేకులతండా జీపీ పరిధిలోని రూప్లానాయక్ తండాకు చెందిన బానోత్ జవహర్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. ఈమేరకు కిసాన్ పరివార్ అధినేత నునావత్ భూపాల్‌నాయక్ మృతుడి కుటుంబానికి రూ.10వేల ఆర్థిక సాయంతోపాటు క్వింటా బియ్యం పంపించగా కిసాన్ పరివార్ మండల బాధ్యులు అందజేశారు.

కేసు నమోదు

మహబూబాబాద్ రూరల్: జిల్లా కేంద్రంలోని నూతన కలెక్టరేట్ సమీపంలో ఈ నెల 5వ తేదీన జరిగిన కారు, ద్విచక్ర వాహనం ఢీకొన్న ప్రమాద ఘటనలో బాధితుడు గుగులోత్ కుమారస్వామి భార్య రమ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని టౌన్ సీఐ వై.సతీష్ సోమవారం తెలిపారు.

కాన్షీరాంకు ఘన నివాళి



దంతాలపల్లి: నివాళులర్పిస్తున్న నాయకులు

దంతాలపల్లి: మండలం బహుజన రాజకీయాల వేగుచుక్క మన్యవార్ కాన్షిరాం అని బీఎస్పీ మానుకోట జిల్లా ఇన్‌చార్జ్ ఎల్.విజయకాంత్ అన్నారు. సోమవారం కాన్షిరాం వర్ధంతి సందర్భంగా మండలకేంద్రంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ ఐతం ఉపేందర్, జిల్లా ఈసీ మెంబర్ ఎడ్ల శ్రీనివాస్, బీఎస్పీ మహిళా కన్వీనర్ మమత, తదితరులు పాల్గొన్నారు.

పెద్దవంగరలో..

పెద్దవంగర: కాన్షీరాం వర్ధంతి వేడుకలను మండల కేంద్రంలో సోమవారం బీఎస్పీ మండల అధ్యక్షుడు రాంపాక కిరణ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కాన్షీరాం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో యాసారపు ప్రవీణ్, నాయకులు రాజేశ్వరి, రమేష్, మల్లేష్ పాల్గొన్నారు.

అక్రమ అరెస్టులతో గెలవలేరు..

పెద్దవంగర: అక్రమ అరెస్టులతో అధికారంలోకి రాలేరని కాంగ్రెస్, బీజేపీ, బీఎస్పీ నాయకులు పేర్కొన్నారు. రాష్ట్ర మున్సిపల్, ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ సోమవారం తొర్రూరు డివిజన్ కేంద్రంలో నిర్వహించే భారీ బహిరంగా సభకు ఆటకం కలిగిస్తారనే నెపంతో పలు పార్టీల నాయకులను ముందస్తు అరెస్టు చేశారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు రాములు గౌడ్, బీజేపీ మండల అధ్యక్షుడు సుధాకర్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సురేష్, బీఎస్పీ మండల అధ్యక్షుడు కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

మహబూబాబాద్ రూరల్: మహబూబాబాద్ టౌన్ పోలీసులు సీపీఎం, సీపీఐ నాయకులను అరెస్ట్ చేశారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి బి.విజయసారథి, సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆకుల రాజు, సెకండ్ ఏఎన్‌ఎం కొల్లూరు అశ్విని, పెరుగుకుమార్, చింతకుంట్ల వెంకన్న, మాలోత్ రవీందర్, బానోత్ సీతారాం, కుమ్మరికుంట్ల నాగన్న, బీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి దార్ల శివరాజ్ ఉన్నారు.



మహబూబాబాద్ రూరల్: అరెస్టయిన నాయకులు

నాణ్యమైన విద్య అందించాలి



మహబూబాబాద్ రూరల్: విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడానికి ఉపాధ్యాయులు నిరంతరం కృషి చేయాలని పర్వతగిరి స్కూల్ కాంప్లెక్స్ హెచ్‌ఎం మందుల శ్రీరాములు అన్నారు. మండలంలోని ముడుపుగల్ ఎంపీపీఎస్ పాఠశాలను సోమవారం ఆయన సందర్శించి, పరీక్షల నిర్వహణను పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎఫ్‌ఏ-1, ఎఫ్‌ఏ-2, ఎస్‌ఏ-1 మార్కులను రిజిస్టర్లలో నమోదు చేయాలని, అదేవిధంగా ఆన్‌లైన్‌లో కూడా నమోదు చేయాలని సూచించారు. ఎఫ్‌ఎల్‌ఎన్ పద్ధతిలో బోధన కొనసాగాలని, విద్యార్థుల హాజరును ఎఫ్‌ఆర్‌ఎస్‌లో నమోదు చేయాలన్నారు. అనంతరం విద్యార్థులను పరీక్షించి సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం వీరారెడ్డి, ఉపాధ్యాయుడు యాకయ్య పాల్గొన్నారు.